
# మేమడిగితే తప్పా?

రచయిత్రి :

శ్రీమతి. గుత్తుర్తి ఈశ్వరీ, సోమేశ్.



శోభనం గదిలోకి నేను పాల గ్లాసుతో అడుగుపెట్టేసరి గుప్పున అగరొత్తుల వాసన గమ్మత్తుగా సోకింది. రా రమ్మని తీపి పదార్థాలు పెదవులను పిలిచాయి. ప్రక్కనే పందిరి మంచం చుట్టూ కట్టిన మల్లిపూల దండలు చుక్కల్లా; వాటి మధ్య శ్రీవారు చంద్రుడుగా కనిపించారు. మెత్తటి పరుపుపై మత్తుగా చూస్తున్న మావారికి పాల గ్లాసు అందిస్తూ చూసిన నా కళ్ళు సిగ్గుతో వాలాయి.

"విజయా!" వారి పిలుపు విని, వింతగా చూసాను.

"ఈ వాచీ తీసుకొని టేబుల్ మీద పెట్టిరా!" అన్నారు.

"నేను అడుగులో అడుగు వేస్తూ రిస్ట్‌వాచీ అందుకొని, టేబుల్ మిద పెట్టి, వారికి ప్రక్కగావచ్చి నిల్చున్నాను. వారు నా చేయి పట్టుకున్నారు. గాజులు గలగలలాడాయి. మనసు జివ్వుమంది.

"విజ్జీ...!" అన్నారు.

మత్తుగా తల వాల్చేశాను.

"కూర్చో..." అని, వారికి ప్రక్కగా కూర్చోబెట్టుకొని, హృదయానికి దగ్గరగా చేర్చుకున్నారు. నా తల నిమిరుతూ–, "విజ్జీ! నిన్నొకటి అడుగనా! నిజం చెప్తావా–?" అన్నారు.

'అడగండి' అని నా తలతోనె సైగ చేసాను.

"ఎవరితో చెప్పవు కదా–!" అడిగారు.

అప్పుడు గూడ చెప్పనని నా తలే సైగ చేసింది.

"అబ్బా! మాటలు రావేమిటి డియర్–?" అడిగారు.

నవ్వి, కళ్ళతోనే ఏమిటన్నట్టు చూసాను.

"నువ్వు ఇంటర్ చదువుతూ ఎందుకు మానేసావ్?" అన్నారు.

"పుష్పవతి కాగానే మాన్పించేసారు!" అన్నాను.

"మంచిపని చేసారు!"

నవ్వాను.

"ఇంటర్‌లో ఎవరితోనైనా ఫ్రెండ్షిప్ చేసావా–?"

"ఆఁ!"

"గర్ల్ ఫ్రెండ్సా! బాయ్ ఫ్రెండ్సా–?"

షాక్ తగిలినట్టు చూసాను.

"నిజం చెప్పటానికి భయపడుతున్నావా–?"

నా కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరిగాయి– "నిజమే చెప్తానండి. గర్ల్ ఫ్రెండ్స్ ప్రియ, సుధ, సత్య తప్ప బోయ్ ఫ్రెండ్స్ ఎవ్వరూ లేరండి. కాని–, ఒకసారి క్లాస్ జరుగుతుండగా పెన్సిల్ వచ్చి నాకు తగిలింది. అది తీసి లెక్చరర్‌కి చూపించి నాకు ఎవరో విసిరారని చెప్పాను. లెక్చరర్ పెన్సిల్‌ని పరీక్షగా చూసి, విజయపై ఈ పెన్సిల్ ఎవరు విసిరారని అడిగారు. ఎవ్వరూ మాట్లాడలేదు. మళ్ళీ లెక్చరర్ 'ఈ పెన్సిల్‌పై జి. ఎస్. ఆర్. అని చెక్కివుంది. ఎవ్వరో మర్యాదగా వచ్చి, తప్పు ఒప్పుకోండి!' అన్నారు. రెండు క్షణాలు నిశ్శబ్దం. ఒక సడెంటు లేచి, టేబుల్ దగ్గర కొచ్చాడు. లెక్చరర్ కోపంతో 'ఏమయ్యా! నీకు బుద్ధిలేదూ! రేపు నీ సిస్టర్స్ మీద ఎవరైనా విసిరితే, నువ్వలా బాధపడ్తావ్? విజయకు తప్పయిందని క్షమాపణ చెప్పుకుంటే సరేసరి, లేకపోతే ఈ గొడవ ప్రిన్సిపాల్ వరకు పోతుంది' అన్నారు.

ఆ స్టూడెంటు నమ్రతతో, 'సారీసర్, ఇది నేను కేవలం చేయాలని చేయలేదు సార్! విసురుగా చేతులు జాపి బద్ధకం విరుస్తుండగా నా చేతిలో పెన్సిల్ తూలి విజయకు తగిలింది. తప్పయిందని ఒప్పుకుంటున్నాను.

క్షమించండి' అన్నాడు. అదండి ఆ రోజు అలా గడచింది!'' అని, చమర్చిన కళ్ళను వత్తుకున్నాను.

''నువ్వు ఏం అనకుండానే చొరవగా పెన్సిల్ విసిరాడా–? ఇదేదో పెద్ద గొడవ జరిగివుంటుంది. అందుకే నిన్ను చదివించడం మాన్పించేసారేమో!'' అంటూ నా నుండి దూరంగా జరిగారు.

నా కళ్ళవెంట జలజలమని కన్నీరు జారింది. 'ఏమని చెపితే నిజం నమ్ముతారో–? క్రొత్తలో అందరూ యింతేనా–? తికమకపడి మూగగా చూసి–, ''నాకే పాపమూ తెలీదండి. నేను చచ్చిపోయినట్టేనండి'' అన్నాను.

వారు, నన్ను తన గుండెలపైకి లాక్కొని–, ''విజ్జీ! ఏడవకు, నువ్వు ఎలా నటిస్తావోనని అడిగాను. అబద్దం చెప్పే వాళ్ళయితే భర్తతో ఇలాంటి విషయాలు చెప్పనే చెప్పరు.'' అంటూ నన్ను బుజ్జగించి, వారి అనుభవంలో జరిగిన సంఘటనలు చెప్తూ వచ్చారు. నేను నవ్వుతుంటే, వారు సంతోషాన్ని పొందుతూ నిద్దురపోకుండా మొదటి రాత్రి గడిపేసాం.

♦ ♦ ♦

మనుగుడుపులు సమయమందు–మా తల్లిదండ్రులుంటున్నది సింధియా న్యూకోలనీలో. అక్కడ మావారు నేను వుండగా, టౌనికి పోయి పిక్చర్ చూద్దామని సిటీ బస్ కోసం ఇద్దరం మైన్‌రోడ్డు కొచ్చాం.

సిటీబస్ వచ్చి ఆగింది. నేను ఫ్రంట్ డోర్‌లో నుంచి ఎక్కాను. వారు వెనుక డోరులోంచి ఎక్కారు. లేడీస్ సీటులో నేను కూర్చుని, వెనుక్కి చూసాను. మా వారికి సీటులేక నిల్చున్నారు. నేను క్షణక్షణానికి వెనుక్కి చూస్తునే వున్నాను. సిటీబస్ స్టేజీ వదలింది. అంతే, నా చూపు వెనక్కి నిలిచిపోయింది. కారణం ఏమిటంటే నా వెనుక మూడు సీట్లు తర్వాత ఇద్దరు కూర్చునే సీటులో ఒక్కర్తే అందమైన యువతి వుంది. ఆమె, మావారిని దిగ్భ్రాంతిగా చూసి–, ''హల్లో–, హెల్త్ ఇనస్పెక్టర్‌గారు! హౌ డూ యూ డూ–?'' అంది కిలకిలా నవ్వుతూ.

''వెరీఫైన్ హెచ్. వి. గారు, చాన్నాళ్ళకు కనిపించారు, గ్లాడ్ టు మీట్ యూ!'' అన్నారు.

''మీకు తెలీదా? నేను మూడు పి. హెచ్. సి. లు మారి, చివరకు యీ ప్రక్క పి. హెచ్. సి. కి ట్రాన్స్‌ఫర్ చేసారు. ఇప్పుడు వైజాగ్‌లో ఆఫీసు కట్టున్నాను. అది సరే, మన పి. హెచ్. సిలో వాళ్ళంతా బాగున్నారా–? ఫామిలీ ప్లానింగ్ కేసులు ఎక్కువగా అవుతున్నాయా–'' అదేమిటి మీరు నిల్చుండిపోయారు. సీటు ఖాళీయేకదా రండి ప్రక్కన కూర్చోవచ్చునండి!'' అంటూ మావారిని చెయ్యిపట్టుకొని, ఆమె ప్రక్కనే కూర్చోబెట్టుకుంది. ప్రశ్నల వర్షం కురిపిస్తుంది. కాని, అక్కడ నుండి సరిగ్గా వినిపించటంలేదు. మావారు ఆమెకు ఏదో



గత 33 సంవత్సరాలుగా ఏకదీక్షతో బ్యాంకు అభివృద్ధికి నిస్వార్థకంగా పాటుపడి ఇటివలే ది కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్ ఛేర్‌మన్ పదవిని అందుకున్న,

## శ్రీ కె. వి. రాఘవాచారి గారు

వీరి సేవను గుర్తించి మద్రాసు పురప్రముఖులు వీరికి గత నెల 3–వ తేదిన న్యూ ఉడ్‌లేండ్సులో ఘనంగా సత్కరించారు.

సమాధానం చెప్తూనే నా వంక చూసీ చూడనట్టు వున్నారు. ఎన్నాళ్ళకో కనిపించిన బాల్యమిత్రులు వలె మాట్లాడుకుంటున్నారు. నాలో జుగుప్స రేగింది.

సరస్వతీ జంక్షన్ వద్ద సిటీ బస్ ఆగింది. నేను ముందుడోర్ నుంచి దిగాను. వారు వెనుకడోర్ నుండి దిగారు. మావారిపై ఎందుకో నాలో ఉక్రోషమో, అది ఉద్రేకమో తెలీదుగాని, మనసులో ఏవగింపు కతకత పొంగుతుంటే నీళ్ళు నములుతూ మింగుతున్నానే గాని, అక్కడ అడిగే అవకాశం చిక్కక మౌనంగానే ఉన్నాను. ఆమెవరో వారైనా చెప్తారని చూసాను. చెప్పలేదు. మేట్నీ షో బిగినయిపోతుందనే తొందర్లో వెళ్ళి టిక్కట్స్ తీసి అంతులేని కథ పిక్చర్ కెళ్ళాం. నాలోని ఊహానే చిత్రంగా తిరుగుతూ తలనొప్పి కల్గించింది; ఇంతకీ ఆమెవరో అంతులేనిదైంది.

పిక్చర్ విడిచారు. సిటీబస్‌లో ఇంటికి చేరుకున్నాం.

మావారు రాత్రిభోజనం ముగించి, రూమ్‌లోకి పోయి బెడ్ పైపడుకున్నారు. నేనూ చేరుకున్నానుకాని, నాలో కోపం బుసలు కొడ్తుంది. వారిప్రక్కనే పడుకునేందుకు నా మనసు అంగీకరించక నేలపై చాప వేసుకొని పడుకున్నాను. వారు తుళ్ళిపడినట్టులేచి, నా దగ్గరకొచ్చి, నన్ను తట్టిలేపారు.

నేను కోపంగా చూసాను.

"ఏం విజయా! అలా ఉన్నావ్ ? పిక్చర్ గూడా సరిగ్గా చూసినట్టులేదు!" అన్నారు.

నేను ముడుచుకొని పడుకున్నాను.

"విజయా!" కోపంగా పిలిచారు.

తుళ్ళిపడి లేచి కూర్చున్నాను.

"రా, మంచంమీద పడుకుందువుగాని" అంటూ నన్ను రెండు చేతులతో లేవదీసి, మంచంమీదికి తీసుకెళ్ళి, "ఏం విజ్జీ! అలా ఉన్నావ్ ? చెప్పవా?" ముద్దుగా అడిగారు.

కొరగా చూస్తూ, "మీతో సిటీబస్‌లో మాట్లాడిందెవరండీ!" అడిగారు.

"ఓ, అదా!" నవ్వారు.

"మీ చెయ్యిపట్టుకొని, ఆమె ప్రక్కనే కూర్చొబెట్టుకుంది. అదీ!"

"అవును, నువ్వు చూస్తున్నావుగదూ!"

"ఆమెకు లేకపోతే పోయింది. మీరూ అంత బరి తెగిస్తారటండీ!"

"ఓస్, అదా నీ ఉడుకు బోత్తనం!"

"అంతేగాదు, ఆమెకు మీకూ ఉన్నసంబంధమేమిటి?"


"విజయా...!" ఆశ్చర్యంగా చూసారు.

"ఉన్న నిజాన్నే నేనూ అడుగుతున్నాను!"

"మంచిదే, ఒకప్పుడు ఆమె మా కొలీగ్. అందులోను హెల్త్ వాళ్ళందరూ సోషల్‌గా మూవ్ అవుతారు. ఇందులో తప్పేముంది?"

"మీలో అలాంటి సంబంధముంటేనే అలా ప్రవర్తిస్తారు! అయినా, చూస్తూ ఏ స్త్రీ ఓర్చుకుంటుంది? తొలిరాత్రి నా అనుభవాన్ని చెప్పితే ఏదో మిషలో అనుమానించారు. మీ మగబుద్ధి చూపించుకున్నారు. మీరు తప్పుచేస్తే "మేమడిగితే తప్పా!?" అన్నాను.

దిగ్భ్రాంతితో జాలిగా చూసారు మావారు.

A BOON TO HOUSEWIVES
SIECO
WET GRINDERS

EQUIPMENT AGENCIES
459, BHARATHIYAR ROAD
P. N. PALAYAM. COIMBATORE-37
PHONE: 34084, 35623 GRAM : SIECO
--INTERLINK